సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 2 ఆగస్టు 2024 | పేజీలు 8

## రిజిస్ట్రేషన్ కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పరిశీలించి నివేదిక ఇవ్వండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని 8 రిజిస్ట్రేషన్ కార్యాలయాల భద్రతా ప్రమాణాలను పరిశీలించి నివేదికను ఇవ్వాలని ఆర్ అండ్ బి, విద్యుత్, అగ్నిమాపక శాఖలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాల భద్రతా ప్రమాణాలపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిత్తూరులో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, చిత్తూరు రూరల్, బంగారుపాళ్యం, కుప్పం, నగరి, పలమనేరు, పుంగనూరు, కార్వేటినగరంలలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయని, ఈ కార్యాలయ భవనాల తాజా పరిస్థితిని, విద్యుత్ సరఫరా, కార్యాలయాల్లో ఉన్న డాక్యుమెంట్‌ల భద్రత, నూతన భవనాల ఆవశ్యకత, స్థలం కేటాయింపు, తదితర అంశాల పై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆర్ అండ్ బి, విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాస రావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ పెద్దిరెడ్డి, విద్యుత్ శాఖ ఈఈ శ్రీహరి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈ దస్తగిరి పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ పింఛన్ అందించేలా
# ప్రభుత్వం కృషి చేస్తుంది

### చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పెన్షన్‌కు అర్హులైన అందరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు కింద సామాజిక భద్రత పెన్షన్‌ల పంపిణీలో భాగంగా 2,71,422 మందికి రూ. 114.43 కోట్లు చెల్లించడం జరుగుతున్నదని గురువారం చిత్తూరు రూరల్ పరిధి చెర్లోపల్లిలో ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్‌తో కలసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో సచివాలయ సిబ్బంది, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో జిల్లాలో ప్రతి నెలా ఒకటవ తేదీనే పూర్తి స్థాయిలో సామాజిక భద్రత పింఛన్‌ల పంపిణీ పూర్తి చేసేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తున్నదని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో వృద్ధులు, వితంతు, వికాలాంగుల, డప్పు కళాకారులు, హిజ్రాలు, చర్మకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, తదితర వర్గాలైన 2,71,422 మందికి రూ. 114.43కోట్లు

మిగతా 2లో

## నా దృష్టికి వచ్చే సమస్యల పరిష్కారంలో
# అలసత్వం వహిస్తే సహించను

### సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:**

నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి గురువారం "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని అందులో నా దృష్టికి వచ్చే సమస్యలపై అరసత్వం లేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా ప్రజలతో ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను వంద శాతం పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. తాను నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని మీతో మాత్రంగా పరిగణించి ప్రజాసమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించే ప్రసక్తే లేదని సంబంధిత అధికారులకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఓ మంచి విజయంతో రాష్ట్రాభివృద్ధి కోసం కంకణ బద్ధులై ముందుకు సాగుతున్నారని ఆయన ఆశయసాధన కోసం చిత్తూరు నియోజకవర్గంలో తాను నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడుపరిష్కరించేందుకు కృషి చేస్తున్నానన్నారు. అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని తెలిపారు. గతవారం అందిన 48 ఫిర్యాదుల్లో 27 ఫిర్యాదులను పరిష్కరించగా, 21 ఫిర్యాదులు పరిష్కారం వివిధ దశల్లో ఉందన్నారు. అలాగే గురువారం "డయల్ యువర్ ఎమ్మెల్యే" కార్యక్రమంలో మొత్తం 45 ఫిర్యాదులు, వినతులు అందాయి. ఇందులో చిత్తూరు నగరపాలక సంస్థ 25, రెవెన్యూ-6, పోలీస్-4, సహాయం-5, ట్రాన్స్‌కో-3, ఏపీఎస్ఆర్టీసీ-1, చుడా-1 చొప్పున ఫిర్యాదులు అందాయి. వీటిని తక్షణం పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ డా. జె.అరుణ, మేయర్ ఎస్.అముద, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖలో హోంగార్డులు చాలా కీలకం

### రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్

### జిల్లా హోంగార్డ్స్ పరేడ్‌ను తనిఖీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పోలీస్‌శాఖలో హోంగార్డులు చాలా కీలకమని రాయలసీమ రీజియన్ హోంగార్డ్స్ కమాండెంట్ ఎం.మహేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌పరేడ్ మైదానంలో జిల్లా హోంగార్డ్స్ పరేడ్‌ను గురువారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన దర్బార్ నిర్వహించారు. ఇందులో హోంగార్డ్స్ యొక్క సమస్యలను తెలుసుకుని జిల్లా ఎస్పీ దృష్టికి తీసికెళ్లి పరి ష్కారం చూపుతామని వెల్లడించారు. హోంగార్డ్స్ కమాండెంట్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ జిల్లా పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. పరేడ్ అనంతరం హోంగార్డులను ప్రోత్సహిస్తూ తిరుపతి జిల్లాలో ఇటీవల కాలంలో పదోన్నతి పొందిన 73మంది హోంగార్డులకు హోంగార్డ్ డీఎస్పీ చిరంజీవి వితరణ చేసిన ఆర్టికల్స్‌ను కమాండెంట్ మహేష్ కుమార్ సదరు హోంగార్డులకు అందజేశారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పుడూ గుర్తు చేసుకుంటూ ఉండాలని, హోంగార్డ్స్‌ల దైనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవేనన్నారు. ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సెంట్రల్ గవర్న మెంట్ ఇన్సూరెన్స్ అయిన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై పాలసీలను ఎల్లప్పుడూ రెన్యువల్ చేసుకుంటూ

మిగతా 2లో



## ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్ పరిశీలన



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తూకివాకం వద్దనున్న ఇంటిగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్‌ను గురువారం సాయంత్రం కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో తూకివాకం వద్ద డ్రై వేస్ట్ ప్రాసెసింగ్ పెసిలిటి ప్లాంట్, బయో మిథలైజేషన్ ప్లాంట్, ఆర్గానిక్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్, సిఎన్‌డి వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్, అదేవిధంగా నిర్వహణలో వున్న 50 ఎంఎల్‌డి ఎస్‌టిపి ప్లాంట్‌ని, అదేవిధంగా నిర్మాణంలో వున్న మరో 25ఎంఎల్‌డి ఎస్‌టిపి ప్లాంట్ నిర్మాణ దశ పనులను కమిషనర్ మౌర్య పూర్తిస్థాయిలో పరిశీలించడం జరిగింది. తిరుపతి నగరంలో ఎంతవరకు వేస్ట్‌ను సేకరిస్తున్నారు. సేకరించిన మొత్తాన్ని ప్రాసెసింగ్ చేస్తున్నారా అని పరిశీలిస్తూ, ఇంటగ్రేటెడ్ సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్‌ను మరింత అభివృద్ధి చేయాలని, అన్ని ప్లాంట్లలో అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించి సేకరించిన

మిగతా 2లో




## ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పార్క్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

వేస్ట్ నుండి మరింతగా ఉత్పత్తులు పెంచాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. కమిషనర్ వెంట తిరుపతి నగరపాలక సంస్థ మునిసిపల్ ఇంజనీర్ వెంకట్రామి రెడ్డి, డీఈ విజయకుమార్ రెడ్డి, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ పాల్గొన్నారు.

## పెన్షన్ పెంపుతో పెన్షన్ దారులకు భరోసా

### గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రతి కుటుంబంలో పెన్షన్ పెంపుతో పెన్షన్ దారులకు భరోసా ఉందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే థామస్ అన్నారు. గురువారం పెనుమూరు మండలంలోని చార్వగానిపల్లి సచివాలయం ఆవరణలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు అధ్యక్షతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.



ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ గతంలో 200 రూపాయలు ఉన్న పెన్షన్ ను వెయ్యి రూపాయలకు పెంచమని, అనంతరం రూ.2వేలు చేశామన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ ను రూ.2వేల నుండి 3 వేల రూపాయలు చేసేందుకు 5 సంవత్సరాల సమయం తీసుకుందని, తమ ప్రభుత్వం రూ.3వేలు పెన్షన్‌ను 15 రోజులలో 4 వేల రూపాయలకు పెంచి పెన్షన్ అందిస్తున్నట్టు తెలిపారు. ఇకనుండి ప్రతీ నెల 1వ తేదీనే పెన్షన్ లబ్దిదారులకు వారి ఇంటివద్దే పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ పెంపుతో పేదలందరి కళ్ళల్లో ఎంతో ఆనందం కనపడుతున్నదన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి మహేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రభు కిరణ్, కూటమి ప్రభుత్వ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీప కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బలిజిపల్లి గ్రామానికి చెందిన దీప ఇటీవల మృతి చెందారు. గురువారం బలిజిపల్లి గ్రామంలో కర్మ క్రియలు జరిగాయి. కర్మ క్రియలకు గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎం.థామస్ హాజరయ్యారు. దీప కుటుంబ సభ్యులను ఓదార్చారు. దీప పిల్లలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వపరంగా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి పాల్గొన్నారు.

## పూతలపట్టు ఎమ్మెల్యేని సన్మానించిన ఎమ్మెల్యే థామస్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు ఎమ్మెల్యేని కలికిరి మురళీమోహన్ జన్మదిన సందర్భంగా ఆయన ను గంగాధర్ నెల్లూరు ఉమ్మడి ఎమ్మెల్యే థామస్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ఘనంగా సంబంధించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## పింఛను పంపిణీ చేసిన ఎమ్మెల్యే థామస్

**ఎస్ఆర్‌పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలం 49 కొత్తపల్లి గ్రామం పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ కార్యక్రమంలో జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం అవ్వ తాతల కళ్ళల్లో ఆనందాన్ని నింపాలని గతంలో ఇచ్చిన దాని కన్నా వెయ్యి రూపాయలు పెంచి పింఛన్ను చంద్రబాబు నాయుడు అమలు చేశారని తెలిపారు అదేవిధంగా ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను కూడా అమలు చేస్తామని తెలిపారు అలాగే జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఉన్న పొన్న యుగంధర్ మండల పార్టీ అధ్యక్షుడు జయ శంకర్ నాయుడు, గుండయ్య సూరి రెడ్డి, యెాగినాయుడు, గురునాథం, జీవన్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.



## అర్హులైన అందరికీ పెన్షన్ అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పెన్షన్‌ల ద్వారా అందించే నగదును మందులు, నిత్యావసర సరుకుల కొనుగులు వంటివాటికి సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులను కలెక్టర్ కోరారు. చెర్లోపల్లి ప్రజల వినతి మేరకు జల్ జీవన మిషన్ క్రింద ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణం చేపడతామని, ప్రతి ఇంటికి నీటి కుళాయి ఏర్పాటు చేస్తామన్నారు. నేషనల్ హైవే అధికారులతో సమీక్షించి అండర్ పాస్ మార్గాలను ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ముఖ్య మంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే సామాజిక భద్రతా పెన్షన్లను పెంచి ఉత్తర్వులను ఇచ్చారని, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు ఒక్కో నెలకు ఒక వెయ్యి రూపాయలు, జూలై నెలలో రూ.4వేలు మొత్తం రూ.7వేలు పెన్షన్‌ను అందించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్‌లు అందించేలా ప్రభుత్వం తరఫున కృషి చేస్తామన్నారు. చిత్తూరు అర్బన్ 46వ డివిజన్‌లో పెన్షన్ ఓబనపల్లిలో సామాజిక భద్రతా పెన్షన్‌ల పంపిణీని జిల్లా కలెక్టర్ పరిశీలించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ సచివాలయ అడ్మిన్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖలో హోంగార్డులు చాలా కీలకం

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలని సూచించారు. మనకు దొరికే కొంత సమయాన్ని కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆరోగ్యకర జీవనాన్ని గడపాలని ఆకాంక్షించారు. విధుల్లో నైపుణ్యాన్ని బాగా మెరుగుపరుచు కోవాలని, పలు మెళకువలు సూచించారు. అదేవిధంగా ప్రయాణాలలో జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ఇన్సూరెన్స్‌లు రెన్యువల్ అవుతున్నాయా లేదా చూసుకొంటూ ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించుకోవాలని తెలిపారు. విధులు మరింత సమర్థవంతంగా ఎలా నిర్వహించవచ్చో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ డిఎస్పి చిరంజీవి, ఆర్ఐ పోతల రాజు, ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, హోంగార్డు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పింఛన్ పంపిణీ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం ఆముదాల పంచాయతీ సామాజిక పెన్షన్స్ పంపిణీ కార్యక్రమాన్ని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం.థామస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొన్న యుగంధర్ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మండలస్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుపై ఎమ్మార్పీఎస్ హర్షం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్సీ వర్గీకరణ దాదాపు 30 ఏళ్ల పోరాటానికి ఈరోజు అంతిమ తీర్పును సుప్రీంకోర్టు ఇవ్వడంలో గౌరవ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ పోరాటం అపూర్వమైనది. గత 30 ఏళ్ల నుంచి ఎంతోమంది ఆత్మబలిలు, ఆత్మహత్యలు, పోలీస్ స్టేషన్లో కేసులు, నిర్బంధాలు, రాజకీయ పోరాటాలు, ఎన్నో చేసినప్పటికీ అంతిమంగా న్యాయం గెలిచిందని భావిస్తున్నాం. ఎస్సీ వర్గీకరణలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, గౌరవనీయులు అమిత్‌షా, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన కృషి మరువలేనిదన్నారు. సుప్రీంకోర్టు నేపథ్యంలో ఈ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని మాదిగ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఎంఆర్పిఎస్ దాని అనుబంధ కార్యకర్తలు వందలాదిగా చేరుకొని బాణసంచా పేల్చుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అంబేద్కర్‌కు పూలమాల వేసి న్యాయం గెలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర అధ్యక్షులు వైకే విశ్వనాథ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నేతలు, సీనియర్ నేత పులి కుంట్ల



గోపి మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు సూరిపాకు వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ,అధ్యాపకులు అంజన్ బాబు, మధు, కిషోర్, రాంప్రకాష్, ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు డాక్టర్ వెంకటస్వామి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య నేత ఆదిశేషయ్య, సుబ్రహ్మణ్యం, దాసు, జిల్లా కార్యదర్శి పునబాకం మునీవేలు, తిరుపతి పట్టణ అధ్యక్షులు పునభాకం వెంకటేష్, తిరుపతిరూరల్ మండలం, జ్ఞాన శేఖర్, పునభకం హరి, ముని, ఎర్రావారిపాలెం మండలం పల్లె పాగు నాగరాజు, బోయిన అంజి, రామచంద్రపురం మండలం, ముండ్ల నాగార్జున, వడమాల పేట, అచ్యుత్ పాల్గొన్నారు

## పెన్షనర్ల కళ్ళలో ఆనందమే చంద్రబాబు ఆశయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**

వృద్ధాప్య, వితంతు, వికలాంగుల కళ్ళల్లో పూర్తి ఆనందాన్ని చూడడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన లక్ష్యం, ఆశయం అని ఆయన అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ సైతం నియోజకవర్గంలో పెన్షనర్లకు అండగా ఉంటున్నారని 32వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి, 32 డివిజన్ సచివాలయ అడ్మిన్ సెక్రటరీ కిషోర్లు పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయినటువంటి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని 32 వ డివిజన్ నందు నిర్వహించారు. లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను అందించి వారి కళ్ళలోని ఆనందాన్ని చూసి ఇది మన రాష్ట్ర



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశించిన నవ్వులన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని అదే కార్యక్రమాలను చిత్తూరు నియోజకవర్గ పరిధిలో చేసేందుకు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేక విజన్ కలిగిన చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు చేపట్టవలసిన అన్ని కార్యక్రమాలను చేపట్టేందుకు ఇప్పటికే శ్రీకారం చుట్టారని అన్నారు. ఎన్నికల హామీల భాగంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు అధికార ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తమ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్య ఏర్పడిన తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకెళ్లి ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గత ప్రభుత్వం విస్మరించిన గృహాల మిగిలిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని లబ్ధిదారులకు త్వరలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వనున్నారని హేమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది షాహినూర్ పాల్గొన్నారు.

## ఎస్వీయు ఎన్ఎంఆర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ నాన్ టీచింగ్ సంఘం ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పనిచేస్తున్నఎన్ఎంఆర్ ఉద్యోగుల సంఘం సర్వ సభ్య సమావేశం గురువారం ఎస్వీ యూనివర్సిటీ సెనేట్ హాల్లో జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో ఎన్ఎంఆర్ అసోసియేషన్‌కి నూతనంగా జి.జయచంద్ర (ప్రెసిడెంట్), సిద్దయ్య (సెక్రటరీ), వి.జగదీష్ (వైస్ ప్రెసిడెంట్) గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంను ఉదేశించి నాన్‌టీచింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట శ్రీధర్ గుర్రంకొండ సెక్రటరీ నెల్లూరు సుబ్రహ్మణ్యంలు వైస్ ప్రెసిడెంట్ కోటాగారం మురళి, జాయింట్ సెక్రటరీ ఆర్.ముత్తువేలు మాట్లాడుతూ ఎన్ఎంఆర్లు అందరు ఐక్యమత్యంగా టైం స్కేల్ సాధించుకోవాలి అని గెట్టిగా చెప్పారు. అలాగే నాన్ టీచింగ్ ఉద్యోగుల అసోసియేషన్‌కు అండగా ఉంటుదని చెప్పారు.



## శ్రీరాములు నాయుడుకి ఎమ్మెల్యే నివాళులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం, రావిళ్ళ వారిపల్లి గ్రామనికి చెందిన టీడిపి సీనియర్ నాయకుడు రావిళ్ళ శ్రీరాములు నాయుడు కర్మక్రియలకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని నాయకులతో కలిసిహాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రావిల్ల గిరిబాబు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొన్నారు.



## నిడుగుర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం నిడుగుర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. నిడుగుర్తి ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్లు రామకృష్ణ, శశి కుమార్ తల్లిపాల గురించి వివరించారు, బిడ్డ పుట్టినప్పటినుంచి ఆరు నెలల వరకు తల్లిపాలనే ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సలోమి, గంగమ్మ, హెల్పర్ చెంచమ్మ,ఆశా వర్కర్ ఆదిలక్ష్మి, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.



## వరల్డ్ స్కార్ఫ్‌డేలో పుత్తూరు స్కౌట్స్ అండ్ గైడ్స్

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** పుత్తూరు కామరాజ్ నగర్ లో ఉన్న స్కౌట్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ సెంటర్లో వరల్డ్ స్కార్ఫ్ డేను విజయవంతంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నమెంట్ బాలికల జూనియర్‌కాలేజ్ ప్రిన్సిపాల్ రఘు పాల్గొని విద్యార్థులనుద్దేశించి విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ ఓర్పు సహనాన్ని సమాజ సేవలయందు పాల్గొనడం ఈ యొక్క స్కౌట్స్ అండ్ గైడ్స్‌లోనే పొందగలమన్నారు. ఈ యొక్క వరల్డ్ స్కార్ఫ్ డే చాలా విశిష్టతను కలిగి ఈ కార్యక్రమంలో నిర్వహించడంలో తాను పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నదని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ డిస్ట్రిక్ట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు విద్యార్థులతో స్కార్ఫ్ డేను విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రేంజర్ లీడర్ భువనేశ్వరి, సుప్రియ, హేమలత గైడ్స్ లీడర్ శైలజ, రోవర్ జై కుమార్ , తదితర జడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రాపురం మండలం లోని రాయల చెరువు పేటలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన తడుకు భానుప్రియ జనార్దన్ దంపతులు పాఠశాల విద్యార్థుల తల్లి తండ్రుల కమిటీ చైర్మన్ రామయ్య అధ్యక్షతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూపతిరెడ్డి సమక్షంలో ఉచితంగా విద్యాసామగ్రిని గురువారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదని చెప్పారు. విద్యార్థులు ప్రాథమిక విద్య దశలోనే చక్కటి ప్రణాళికలతో విద్యను అభ్యసిస్తే ఉన్నత విద్యను అభ్యసించడానికి దోహదపడుతుందని తెలిపారు. తద్వారా సమాజంలో మంచి గుర్తింపు కూడా లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ మెంబర్ గోపియాదవ్ ఉపాధ్యాయులు మైథిలి, కృష్ణమ్మ, లోకేశ్వరి పాల్గొన్నారు.



## సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు

### తల్వాయిపాడులో పింఛన్ పంపిణి చేసిన నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఎన్నికల ముందు పింఛన్ విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని తాల్వాయిపాడు గ్రామం నందు పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గతంలో రూ.200లు ఉన్న పింఛన్‌ను వెయ్యి రూపాయలకు పెంచారని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం పింఛన్ పెంపు విషయంలో విఫలమయ్యిందని ఎన్నికల ముందు పింఛన్ ఒకేసారి పెంచతారని చెప్పి విడతల వారీగా పెంచారని వారు తెలియచేసారు. రాష్ట్రంలో పింఛన్ పెంచిన ఘనత ఒక్క నారా చంద్రబాబునాయుడుకి మాత్రమే దక్కుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్పులు పాలవ్వకుండా సీఎం చంద్రబాబు నాయుడు పింఛన్ పెంచారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి బంగారమ్మపేట గ్రామపంచాయతీ సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, నాయకులు సిద్ధలయ్య నాయుడు, పెళ్లకూరు మండల ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాపూరు పరుశురాం, స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ గంగభత్తిన శ్రీనివాసులు, గంగాబత్తిన రామకృష్ణ, కిలారి గోపి పాల్గొన్నారు.



## 30 ఏళ్ల పోరాటం ఫలించింది

**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పద్మశ్రీ సర్కిల్ వద్ద ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం సాయంకాలం ఎమ్మార్పీఎస్ నాయకులు చిత్తూర్ ఎమ్మార్పీఎస్ జనరల్ సెక్రెటరీ యువరాజ్,రాజు, పాండురంగయ్య ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. వారు మాట్లాడుతూ 30ఏళ్ల కల పోరాటం నెరవేరింది అన్నారు. కాంగ్రెస్ కారణంగానే సుప్రీం కోర్టు తీర్పు వచ్చిందన్నారు. న్యాయమైన డిమాండ్లకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇచ్చారన్నారు. గతంలో ఉన్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కూడా తమకు మద్దతు ఇచ్చారన్నారు. అదేవిధంగా ఏపీలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాదిగలకు మద్దతు తెలిపారన్నారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు సుప్రీం తీర్పుతో వచ్చిందన్నారు. వర్గీకరణ కోసం ముందుగానే ప్రతిపాదనలు పంపారన్నారు. అనంతరం మందకృష్ణ మాదిగ సుదీర్ఘ పోరాటంలో ఏ బి సి డి వర్గీకరణ ప్రతిఫలం లభించిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రం ప్రభుత్వాలు తమకు సహకరించారన్నారు. ఆగస్టు ఒకటో తారీఖున తమకు ఎస్సీ వర్గీకరణ రావడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి నాయకులు, ఎంఈఎఫ్ నాయకులు, నాగరాజు, కృష్ణమూర్తి, హరికృష్ణ వెంకటాచలం, పాండు కొండయ్య, నేతాజీ, కార్యకర్తలు పాల్గొన్నారు.




## శివనామ స్మరణలతో వైభవంగా ప్రదోష పూజలు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:**

నాగలాపురం మండలం పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామి వారికి, వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రదోష పూజలకు ప్రసాదం ఉభయదారులుగా నింద్ర శ్రీనివాస మిల్క్ కుటుంభసభ్యులు పాల్గొన్నారు. వీరికి ఆలయ మర్యాదలతో దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి ప్రసాదములు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:**

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడి ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుమూరు మండలంలో చోటుచేసు కుంది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండలంలోని చిన్నమరెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన కె.వెంకటముని రెడ్డి కుమారుడు కె.పద్మనాభ రెడ్డి(42) వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తు న్నాడు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పోషణ కొరకు వ్యవసాయంలో చేసే వారు. వ్యవసాయ అవసరాల నిమిత్తం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ట్రాక్టర్ తీసుకొని వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ సంఘటనలో పద్మనాభరెడ్డి ట్రాక్టర్ కిందపడి అక్కడ కక్కడే మృతి చెందాడు. దీంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పెనుమూరు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని మృతదేహాన్ని స్వాధీనంచేసుకొని పోస్టు మార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.





**CHANGE OF NAME**

I, **Abdul Sattar Shaikh Asmatullah,** (old Name) R/o, Flat No:435, Rayudu Colony, Madanapalli Road, Rayachoty, Annamayya DT AP. Have Changed My Name And sur As SHAIKH AZAMATHULLA (New name), S/O **SHAIKH ABDUL SATTAR**

**CHANGE OF NAME**

I, **PULGANI HEMALATHA,** (Old Name) R/o, 20-6-91, Maruthi Nagar, Korlagunta, Tirupati DT, AP. Have Changed My Name as PULAGANI HEMALATHA (New Name), W/O **PULGANI CHIRANJEEVI**



## కాణిపాకం వరసిద్ధిని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్

**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్, పుట్టిన రోజు సందర్భంగా గురువారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఈవో ఎ. వెంకటే శు అర్చకులు,వేదపండితులు రాజగోపురం వద్ద పూర్ణకుంభాలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వెడపండితులచే అశ్వరచన చేసిన అనంతరం ఆలయ. ఈవో ఎ వెంకటేశు, చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ మాజీ ట్రస్టు బోర్డు చైర్మన్ మణి నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, ఐరాల మాజీ జడ్పిటిసి లత, సూపర్డెంట్ కోదండపాణి, వాసు, టెంపుల్ ఇన్ స్పెక్టర్ విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనమే సీఎం ధ్యేయం : ఎమ్మెల్యే థామస్





చౌక దుకాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే థామస్, సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్ర దేశ్‌గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ అన్నారు. గురువారం మండలంలోని జక్కిదొన గ్రామంలో నూతనంగా నిత్యవసర వస్తువుల చౌక దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు పరుస్తున్నారని ఆయన అన్నారు. ఏ ముఖ్యమంత్రి సాహసం చేయని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టి అమలుపరచడానికి ప్రణాళికలను రూపొందిస్తున్నారని, ఇటువంటి ముఖ్యమంత్రి ని ప్రజలు ఎప్పటికీ మరచిపోలేరని ఆయన అన్నారు. గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో అన్ని మండలాలకు అభివృద్ధి నిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలాల్లో తాగునీటి, రోడ్లకు నిధులు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెదురుకుప్పం మండలంలో గోకులాలకు సంబంధించి 20 షెడ్లు మంజూరయ్యాయని, వీటిని రైతులు వినియోగించుకోవాలని కోరారు. రెండవ దశలో మరికొన్ని షెడ్లు మంజూరకు ప్రతిపాదనలు తయారు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రజలు ఎవ్వరు ఇబ్బందులు పడకూడదని, ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకొని రావాలని ఆయన కోరారు. దళారుల వ్యవస్థ ఉండరాదని ఆయన ప్రజలకు తెలిపారు. తనను కానీ, తన వ్యక్తిగత కార్యదర్శులకు సమాచారం అందజేస్తే వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గంటవారిపల్లి యువత అధ్యక్షుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు ఎమ్మెల్యేను ఘనంగా గజమాలతో సత్కరించారుకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కామసాని లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గంగాధర నెల్లూరు తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, గంటా వారి పల్లి తెలుగు యువత అధ్యక్షుడు బండి విష్ణువర్ధన్ రెడ్డి, టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబునాయుడు, గంటా వారి పల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబురెడ్డి, పోటుగారి గంగయ్య, వరప్రసాద్, చాణిక్య ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అందురూ బాగుండాలి - అందులో నేనుండాలి

### : ఎమ్మెల్యే నెలవల

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గురువారం ఎమ్మెల్యే డా నెలవల విజయ శ్రీ ఆధ్వర్యంలో సూళ్లూరు పేట పట్టణ ప్రాంతంలో సోనియా గాంధీ నగర్ ' రాఘవయ్య పేట లోని వృద్ధులకు వికలాంగులకు 'వితంతువులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యకమాన్ని విజయ వంతం చేశారు. అనంతరం సోనియా గాంధీ నగర్‌లో ఉన్న వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఆకు తోట రమేష్ సహకారంతో చీరను ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరు పేట నియోజిక ప్రజలు నాపై చూపించిన ప్రేమతో నేను ఈ రోజు మీ ముందుకు వస్తున్నాను, నన్ను నాయకులు కార్యకర్తలు అభిమానులు నాకు సహాయ సహకారాలు అందిస్తూ నన్ను ముందుకు తీసుకు పోతున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం ఇంటి వద్దకే పెన్షన్ కార్యక్రమాన్ని మా చేతుల మీదుగా అవ్వ తాతలకు పెన్షన్ పంపిణీ చేయడం నా అదృష్టంగ బావిస్తున్నా సూళ్లూరు పేట నియోజిక వర్గాన్ని అభివృద్ధి చేయ డానికి సంసిద్ధంగా ఉన్నానని అన్నారు నియోజక వర్గంలో ప్రజలు అందురు బాగుండాలని అందులో నేనుండాలాన్నదే నా లక్ష్యం అన్నారు. రాబోవు రోజుల్లో ముఖ మంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో సూళ్లూరు పేట, మండల పరిధిలోని అన్ని పంచాయితీలకు కావలసిన నిధులు తీసుకు వచ్చి చంద్రన్న పాలనను ప్రజలకు అందిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగు దేశం సీనియర్ నాయుకుడు తిరుమూరు సుదాకర్ రెడ్డి ఎజి కిషోర్ మస్ సిసిల్ అధ్యక్షులు పెంచలయ్య సురేష్ నాయుడు మునిరాజ సురేష్ తదితరులు పాల్గొన్నారు.







## పేదరిక నిర్ములానే సీఎం చంద్రబాబు ధ్యేయం

- పేద ప్రజల ఆకలితో రాజకీయం చేసే నాయకుడు జగన్
- పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్ములానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీ మోహన్ అన్నారు. గురువారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పెన్షన్ పంపిణీ పండుగ కార్యక్రమంలో భాగంగా పూతలపట్టు నియోజక వర్గం పరిధిలో బొమ్మసముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన పెన్షన్ పండుగ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలని ఆలోచన చంద్రబాబు నాయుడు ఉంటే.. పేదల ఆకలితోనూ రాజకీయం చేసే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. గురువారం ఉదయం ఐరాల మండలం, బొమ్మసముద్రం. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం పుట్టిన రోజు సందర్భంగా బొమ్మసముద్రం గ్రామం ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసిపంచి పెట్టారు. అనంతరం ఎమ్మెల్యే కుప్రజలు ఆప్యాయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి పూతలపట్టు ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ప్రజల కళ్ళల్లో ఆనందం చూసేందుకు నారా చంద్రబాబు నాయుడు నాలుగు వేల రూపాయలకు ఫించన్ ను పెంచారని, పేదల పట్ల గౌరవం, భాధ్యత కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కరే అనేది ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. జగన్ ప్రభుత్వంలో అరాచకాలను ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు పెట్టి భయాందోళనకు గురి చేశారని తెలిపారు. పరిపాలన అర్ధం కాక అస్తవ్యస్తంగా పరిపాలన సాగిస్తూ నిధులను ఎక్కడ పెట్టాలో అర్ధం కాక దుర్వినియోగం చేశారని, ప్రతి ఒక్క వ్యక్తిపై లక్షల రూపాయలకు పైగా అప్పు భారంను జగన్ మోపారన్నారు. పేదల ప్రజలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటే అన్నది ప్రజలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా భద్రత పెన్షన్ పంపిణీ



లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న
టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్కు అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ ఎన్టీఆర్ భరోసా భద్రతా పెన్షన్ ను అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చర్యలు చేపట్టారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ వెంకటీల తెలిపారు. గురువారం నగరం లోని స్థానిక 8 వ డివిజన్ శ్రీనివాస నగర్ ల సచివాలయ సిబ్బంది తో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్ సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వృద్ధులు , వితంతువులు , దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని సచివాలయ సిబ్బందిని ఉదయం 6 గంటలనుండే పెన్షన్ దారుల ఇళ్లవద్దకు పంపిణీ చేయిస్తున్నారు. మొదటి రోజున రాష్ట్ర వ్యాప్తంగా 97 శాతం, లబ్ధిదారులకు పెన్షన్ అందించడం జరిగిందన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు సీఎం చంద్రబాబు

- న్యాయబద్ధంగా నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నిక
- అధికార అహంకారంతో గతంలో వైకాపా ఎన్నికలు
- శాసనసభ్యులు గురజాల జగన్మోహన్



నూతన స్టాండింగ్ కమిటీ సభ్యుల అభినందనలు తెలియజేస్తూ మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు బ్యూరో, మేజర్ న్యూస్:** క్రమశిక్షణకు మారుపేరు తమ పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆయన అడుగుజాడల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన ప్రతి కుటుంబ సభ్యుడు నడుస్తూ ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందిస్తున్నామని అలాగే తాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళుతున్నట్లుచిత్తూరు నియోజకవర్గ శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి స్టాండింగ్ కమిటీ ఎన్నికల సందర్భంగా ఆయన ఎన్నికలను పరిశీలించేందుకు నగరపాలక సంస్థ కార్యానికి రావడం జరిగింది. గత ప్రభుత్వంలో ఏర్పడిన స్టాండింగ్ కమిటీ పదవి కాలం పూర్తి కావడంతో నగరపాలక సంస్థ కమిషనర్ అరుణ ఆధ్వర్యంలో నూతన సభ్యులను ఎన్నుకోవడం కోసం ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపాకు చెందిన కార్పొరేటర్లు ప్రస్తుతం జరుగుతున్న నూతన స్టాండింగ్ కమిటీ ఎన్నికలు సజావుగా జరగడం లేదని అధికార బలాన్ని అంగ బలాన్ని అడ్డుపెట్టుకొని ఏకపక్ష ధోరణి ద్వారా ఎన్నికల నిర్వహిస్తున్నారని ఆరోపించడంతో ఆగ్రహించిన శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ గతంలో వైసిపి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ గాని ఏ పదవులకు గాని ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించిన దాఖలు లేవని వైకాపా నేతలకు గుర్తు చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఆ ప్రభుత్వంలోని పాలకులు చేసిన అరాచకాలకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం నేర్పిన ఇప్పటికీ బుద్ధి రాకపోవడం శోచనీయమన్నారు. తాము చంద్రబాబు నాయుడు సైనికులమని ముఖ్యమంత్రిగా ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని తమ నియోజకవర్గంలో అభివృద్ధికి ఏది అడ్డు రాకూడదని భావించి స్వచ్ఛమైన ప్రజా రంజక కార్యక్రమాలను చేస్తున్నానని అన్నారు. చిత్తూరు నియోజకవర్గంలో ఇప్పటికే చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నిక కార్పొరేటర్ల సమక్షంలో ఎన్నికల నియమావళి మేరకే కమిషనర్ నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో నగరపాలక సంస్థకు జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో 38 మంది కార్పొరేటర్లు దౌర్జన్య కాండము సృష్టించి అవినీతి అరాచకాలకు పాల్పడి ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని ప్రస్తుతం మాపై ఆరోపణ చేస్తున్న వైకాపా నేతలు గుర్తించుకోవాలన్నారు. తాము మీలాగా ఏకగ్రీవంగా స్టాండింగ్ కమిటీని ఎన్నుకోవడానికి చూడలేదని న్యాయబద్ధంగా ధర్మబద్ధంగా తమ పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్పొరేటర్ల సమక్షంలో ఎన్నికలు నిర్వహించామని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీ లో ఉన్న ఎప్పుడు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే పరిస్థితే లేదని అన్నారు. నగరపాలక సంస్థలో అధిక మెజార్టీ కలిగిన వైకాపా కార్పొరేటర్లే ప్రస్తుత నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం, వారి పాటికే చెందిన ఒక డిప్యూటీ మేయర్ ఇద్దరు కార్పొరేటర్లు పోటీ చేసిన వారిని ఆదరించకపోవడం ముగ్గురికి కేవలం ఒక్కొక్క ఓటు మాత్రమే లభించడం జరిగిందని దాన్ని బట్టి చూస్తే మీకే మీ గత పాలనలో ఎలాంటి అరాచకాలు జరిగాయి అనేది తెలుస్తోందని పేర్కొన్నారు. విమర్శలను మాని చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలి తప్ప ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం మానుకోవాలని లేనిపక్షంలో ప్రజా శ్రేయస్సు దృష్ట్యా తాము కూడా తగిన గుణపాఠం వైకాపా నేతలకు నేర్పవలసి వస్తుందని ఈ సందర్భంగా శాసనసభ్యులు పరోక్షంగా వైకాపాలకు హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం చిత్తూరు నగరపాలక సంస్థ నూతన స్టాండింగ్ కమిటీ సభ్యులు గా విజయం సాధించిన అశోక్ కుమార్, శశి కుమార్, నిర్మల, రాజేష్ రెడ్డి, సుష్మ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యుల వెంట నగరపాలక సంస్థ మేయర్ ఆముద, నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అరుణ పార్టీ రాష్ట్రనాయకులు వసంత కుమార్, కో ఆప్షన్ సభ్యులు కోలా కిరణ్ కుమార్, జనసేన పార్టీ కార్పొరేటర్ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సామాజిక వర్గాన్ని పక్కన పెట్టారు

- అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులను మార్చడం వల్లే వైసిపికి పరాజయం
- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి




**తిరుపతి, మంగళం, మేజర్ న్యూస్:** గత 2024 అసెంబ్లీ, ఎంపీ ఎన్నికల్లో గత ప్రజాప్రతినిధులను కాకుండా ఆయా నియోజకవర్గాల్లో మార్చి వేరొక అభ్యర్థులను బరిలో దింపినందువల్లే వైకాపా ఘోర పరాజయం పాలైయిందని... మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి వెల్లడించారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం మీడియా ముందు ఆయన వైసిపి సహచరులతో కలిసి మాట్లాడుతూ.. వైసీపీ ఓటమికి కారణం జగన్ సామాజిక వర్గాన్ని పక్కన పెట్టడమేనన్నారు. కూటమి నేతలు చంద్రబాబు , పవన్ కళ్యాణ్ లు వారి కులాన్ని ఓన్ చేసుకున్నారని.. ఇది ఈసారి వారి విజయానికి దోహద పడిందన్నారు. వైసిపి పాలనలో పేదల పిల్లల కోసం తీసుకువచ్చిన ఇంగ్లీష్ విద్య జోలికి పోవద్దని కూటమి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. లోకేష్ రెడ్ బుక్, చంద్రబాబు, పవన్లు ఒకసారి వైసీపీ లీడర్లపై జరుగుతున్న దాడులపై స్పందించాలన్నారు. గత వైసిపి లోని ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు, కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని.. దీనిని అరికట్టాలని కోరారు. ప్రభుత్వాలు శాశ్వతం కాదని మారుతుంటాయని , దీనిని ఎన్డీఏ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

# సకాలంలో అందజేయాలి

: కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతినగరం, మేజర్న్యూస్:** ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పంపిణీ సకాలంలో అర్హులకు అందజేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరానగర్, రాజీవ్ గాంధీ కాలనీ, ఎమ్మార్ పల్లె, ఐ.ఎస్.మహల్, నెహ్రూ నగర్, మరికొన్ని ప్రాంతాల్లో ఫించన్ల పంపిణీ జరుగుతున్న ప్రాంతాలను ఉదయం 6 గంటల నుండే కమిషనర్ మౌర్య స్వయంగా పరిశీలించి తగు సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా 24వ డివిజన్ ఇందిరానగర్లో మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, బిజెపి నాయకులు వరప్రసాద్ సమక్షంలో జరుగుతున్న ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ఫించన్లకు ఒకటవ తేది తెల్లవారు జాము నుండే సచివాలయ సిబ్బంది ద్వారా అందరికి అందే ఏర్పాట్లు చేసినట్లు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్.మౌర్య వివరించారు.



విచారణ చేపట్టిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్

# సమస్యలపై విచారణ చేపట్టిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని తెల్ల గుండ్లపల్లి రామ్మూర్తి సోమవారం జిల్లా కలెక్టర్కు సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. తదుపరి క్షేత్రస్థాయి విచారణ మంగళవారం లేదా బుధవారం చేపట్టనున్నట్లు తహశీల్దార్ జయంతి కుమార్ తెలిపారు.

# అధికార పార్టీలో ఉన్నా.. అంతా నా ఇష్టం!

**సూళ్లూరుపేట, మేజర్న్యూస్:** మండల పరిధిలోని కోట పోలూరు గ్రామ ముఖ ద్వారం నిర్మాణ పనులకు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజలు వ్యతిరేకిస్తున్నా ఆర్చి నిర్మాణ పనులు చేపడుతున్న అధికార పార్టీ మహిళా నాయకురాలు ఎవరు అడ్డు వచ్చిన ఆర్చి నిర్మాణ పనులు ఆపే ప్రసక్తే లేదని, అంతా నా ఇష్టం అన్న దోరణిలో ఉండం చూస్తే ఆ మహిళా నాయకు రాలు ఇసనాక వాణి పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఆర్. అండ్ 'బి రోడు సూళ్లూరు పేట నుండి కోట వాకాడు ప్రజల సౌకర్యానికి అప్పటి ముఖ్యమంత్రి నెదురు మల్లి జనార్ధన్ రెడ్డి సహకారంతో రోడ్డు నిర్మాంచారు. అంతే కాకుండా ప్రస్తుతం కంపెనీలలో పనిచేసే కార్మికులు వందల సంఖ్యలో ఈ రోడ్డు మార్గం లో పోవలసి ఉంది ఈ మలుపు దగ్గర అనేక రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు ప్రజలు కోసం కాకుండ ఆ తెలుగు దేశం పార్టీ మహిళా నాయకు రాలు భర్త దివంగత నేత నూజి బెంగాళ్ళమ్మ దేవస్థానం చెర్మన్, అనేక పదవులు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన ఇస్నాక హర్షవర్ధన్ రెడ్డి పేరుతో ఆర్చి నిర్మించాలని ఈ ఆటవిక పనులపై ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు తవ్విన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయని, ఆయా గ్రామాల ప్రజలు అడ్డు కున్న వారిపై పోలీసులకు సమాచారం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే కోటపోలూరు గ్రామస్తులు ఆర్అండ్బి అధికారులకు అర్జీ కూడా సమర్పించామని తెలిపారు. ఆ మహిళా నాయకు రాలు భర్త ఇసనాక హర్షవర్ధన్ రెడ్డి పేరు పెట్టు కోవాలని అనుకున్నప్పుడు అనాధులకు సొంత నిధులతో భవనం నిర్మించి వచ్చు కదా, లేదా పిల్లలకు స్కూల్ భవనం అలాంటివి చేస్తే బాగుంటుంది కానీ ప్రజలకు ఇబ్బంది కరంగా ఉండే నిర్మాణాలు చేపట్టడం ప్రజల్లో వ్యతిరేకం వస్తుందని భావిస్తున్నారు. ఈ మహిళా నాయకురాలు వల్ల అటు అధికార పార్టీ నాయకులపై నిందలు పడే అవకాశం ఉందని అంటున్నారు. ఈ రోడ్డు డబల్ రోడ్డుకు ప్రతి పాదనలు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆర్చి పనులు చేపట్టడం అవి వివేకము అవుతుంది. పైగా ఈ లాంటి చట్ట వ్యతిరేకంగా పనులు వల్ల అధికార పార్టీ కూటమి ప్రభుత్వంపై కూడా నిందలు పడే అవకాశాలు లేక పోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నాయకులు చొరవ తీసుకొని పనులు నిలిపి వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాశం

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మొదటి నెలలోనే పెన్షన్లను పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిఅని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. పట్టణంలోని 15వ వార్డులో ఎమ్మెల్యే, నాయకులు లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. స్థానికులు వాటిలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు



అధికారుల ను సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చారని గెలిచిన మొదటి నెలలోనే పెంచారని గుర్తు చేశారు నియోజకవర్గ వ్యాప్తంగా ఈరోజు నాయకులు అధికారులు లబ్ధిదారులకు పెన్షన్లు అందజేస్తున్నారని 15వ వార్డులో రోడ్లు కల్వర్టర్లు త్వరలో నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు రవీందర్ రెడ్డి, ప్రవీణ్, సాయి ముని గిరీష్, గోపాల్ రావు, ముత్తుజ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాతాశిశు మరణాల నివారణే లక్ష్యం



**గూడూరు రూరల్ మేజర్న్యూస్:** మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా వైద్యు లు, సిబ్బంది పనిచేయాలని తిరుపతి జిల్లా టాస్క్ ఫోర్స్ ప్రధాన అధికారి డాక్టర్ శ్రీనివాసరావు అన్నారు. టాస్క్ ఫోర్స్ బృందంలోని జిల్లా గణాంకాధికారి నాగేంద్రకుమార్, ఇన్చార్జ్ డీపీ హెచ్ఎం ఓ బేబీరాణి, డీపీఓ ప్రకాష్ గురువారం పట్టణంలోని బనిగిసాహెబ్ పేట అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్ల లు, గర్భవతులు, బాలింతలు రక్తహీనతతో మరణించకూడదన్నారు. అందుకు సంబంధించిన వైద్య సదుపాయాలు సకాలం లో కల్పించాలని తెలిపారు. ప్రతి కాన్పు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగే విధంగా చూడాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో బాలింతలకు, గర్భవతు లకు ఇచ్చే బలవర్ధక ఆహారాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అర్బన్ హెల్త్ సెంటర్ క్షేత్ర స్థాయి వైద్య రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి షేక్ సల్మ, సూపర్వైజర్లు శకుంతలమ్మ, విక్టోరియా, ఏఎన్ఎం పర్వీన్, స్టాఫ్ నర్స్ విజయమ్మ, దీప్తి, ఫార్మాసిస్ట్ కమలేశ్వర్ రావు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రకాష్, డీఈఓ భవాని, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పుపై...మందకృష్ణ ఫొటోకు పాలభిషేకం

**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** యస్సీ కులాల వర్గీకరణపై గురువారం సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై, ఎం ఆర్ పి ఎస్ ఉద్యమ నేత మంద కృష్ణ మాదిగ ఫోటోకు పాలాభిషేకం నిర్వహించి నట్టు మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు దాసు తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక టిటిడి పరిపాలనా భవనం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును పురస్కరించుకొని వర్గీకరణ సాధించడంలో అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగీతం సుబ్రమణ్యం, శివయ్య, ధనుంజయ్, ప్రొఫెసర్ మధు, లోకి చంద్ర, రమణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వాలమేడు పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

**వాకాడు, మేజర్ న్యూస్:** వాకాడు మండల పరిధిలోని వాలమేడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బిజెపి గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి పర్యవేక్షణలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. పాఠశాల ఆవరనంలో అపరిశుభ్రంగా ఉండడం,పిచ్చి మొక్కలు తో నిండిపోయి ఉండడంతో వాటిని తొలగించడం జరిగింది. ప్రధానంగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండడంతో అక్కడ వాతావరణం ఆహ్లాదకరంగా చర్యలు చేపట్టారు. మరుగుదొడ్లను ఉపయోగించుకునే విధంగా పనులు నిర్వహించారు. పాఠశాల పరిసరాలని పూర్తిస్థాయిలో మార్చి విద్యార్థిని, విద్యార్థులకు ఆ ప్రదేశాన్ని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతామని పురుషోత్తం రెడ్డి తెలిపారు.



## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు అధ్యక్ష సంఖ్యలో పాల్గొన్నారు.

## విశ్వసనీయతకు మారుపేరు చంద్రబాబు నాయుడు

**నాయుడుపేట మేజర్న్యూస్:** గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతి పాలు చేసినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పెన్షన్లను నేడు పంపిణీ చేయడం తనకెంతో గర్వకారణంగా ఉందని సూళ్లూరుపేట నియోజకవర్గ తెలియజేసిన పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. గురువారం పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మొదలైంది. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసునం బేటి విజయభాస్కర్ రెడ్డి నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ టిడిపి యువ నాయకుడు నిలబల రాజేష్ మొదలగువారు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ చైర్మన్ శర్సనం బేటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మూడు, నాలుగు నెలల క్రితం ఈ పింఛన్లు ఇవ్వడానికి అది కూడా రూ. 3000 పింఛన్ ఇవ్వడానికి వలంటీర్లు లేరంటూ కుట్రపూరితంగా పింఛన్ కోసం వృద్ధులను సచివాలయాలకు, బ్యాంకులకు ఎండలో రప్పించారు. ఎండ దెబ్బకు ఎంతో మంది వృద్ధులు మరణించారు. వారి మృతదేహాలతో కూడా



జగన్ శవ రాజకీయం చేసాడు. అందుకే జనం తమ ఓటుతో జగన్‌కి బుద్ధి చెప్పారనీ తెలిపారు. నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ మాట్లాడుతూ విజ్ఞులైన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు అరాచక వాది జగన్ను సుచిత్తుగా ఓడించి సమర్థుడైన చంద్రబాబు నాయుడు పరిపాలన ను తెచ్చుకున్నారని పేర్కొన్నారు. నాయుడుపేట పట్టణ వ్యాప్తంగా తెలియజేసిన పార్టీ శ్రేణులు ఎంతో ఉత్సాహంతో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ ఎంపీడీఓ

**వెదురుకుప్పం, మేజర్న్యూస్:** మండలంలోని వెదురు కుప్పం మండలంలోని 25 పంచాయతీల్లో గురువారం పింఛన్ల కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. నల్ల వెంకట సచివాలయం పరిధిలో టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అదేవిధంగా కొమరగుంట పంచాయతీ పరిధిలోని ఆయన గారి పల్లి గ్రామంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం ప్రధాన కార్యదర్శి ముని చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఈవోపీఆర్డి పురుషోత్తం, పచ్చికాపలం క్లస్టర్ ఇంచార్జ్ చెంగల్రాగిరెడ్డి, జిల్లా క్రిస్టియన్ సెల్ ప్రధాన కార్యదర్శి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



నల్ల వెంగనపల్లిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ వరప్రసాద్

## పట్టణంలో వాడవాడల పింఛన్ల పంపిణీ

**గూడూరు, మేజర్న్యూస్ :** పటణంలోని 4వ క్లస్టర్ పరిధిలోని 24,25,26, వార్డుల లో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాలతో 4వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిల్లు చెంచురామయ్య ఆధ్వర్యంలో ఉదయం 6గంటలకే సామాజిక పింఛన్లు పంపిణీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు ఇళత్తూరు పురుషోత్తం, రుద్రరాజు సుధాకర్ రాజు, వేమసాని మురళి నాయుడు, కొండూరు శుభరత్నమ్మ, కోసూరు వెంకట క్రిష్ణ, దువ్వూరు జనార్ధన్, లల్లూ యాదవ్, పులి శ్రావణ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం అరికట్టుటకు సహకరించండి

**నాయుడుపేట మేజర్న్యూస్:** ఆధునిక సమాజంలో బాల్యవివాహాలు జరిపించడం నేరమని వీటిని అదొక కట్టడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని నాయుడుపేట సీడీపీఓ కే ఉమామహేశ్వరి కోరారు. మండలంలోని బిరుదువాడ వద్ద గల గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన 100 రోజుల మిషన్ శక్తి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలను రద్దు చేయడం గురించి,



బాల్య వివాహాల ను చట్టరీత్యా నేరంగా పరిగణించడం గురించి ముఖ్యంగా విద్యానులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించడం అత్యవసరమని ఆమె పేర్కొన్నారు. లైంగిక వేధింపులకు గురికాబడిన విద్యార్థులలో, మహిళలు తీసుకోవాల్సిన చర్ల గురించి అవగాహన కల్పించారు. అనంతరం అత్తిమిట్ట గ్రామమునందు ఈ నెల ఒకటి నుంచి 8 వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో మొదటి రోజు ఆమె పాల్గొని పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని అదేవిధంగా రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు తాగిస్తూ అదనపు పోషకాహారం అందించాలని ఆమె తెలిపారు. అదేవిధంగా బాలింతల సమయంలో ప్రతి మహిళ పరిశుభ్రంగా ఉండాలని ఆమె అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అత్తిమిట్ట గ్రామ ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ కే మణెమ్మ పాల్గొన్నారు.

## గూడూరు నుండి తిరుమల బస్ సర్వీసులు పునరుద్ధించాలి

**గూడూరురూరల్ మేజర్న్యూస్:** భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం గూడూరు ఆధ్వర్యంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ ఆదేశాల మేరకు బీజేవైఎం తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి సూచనల మేరకు గూడూరు తిరుమల బస్సు సర్వీసులను పునరుద్ధించాలని గూడూరు ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ మాట్లాడుతూ కరోనాకు ముందు గూడూరు రైల్వే స్టేషన్ నుండి దాదాపు 5 బస్ సర్వీసులో గూడూరు తిరుమలకు ఉండేవని, కానీ కరోనా తర్వాత అవి తీసేయడం జరిగిందని, పలు రాష్ట్రాల నుండి తిరుమలకు గూడూరు నుండి అనేకమంది భక్తులు వెళుతున్నారని, వారి సౌకర్యార్థం వెంటనే గూడూరు తిరుమల బస్ సర్వీసులను పునరుద్ధించి తోడ్పడాలని ఆయన అన్నారు అదేవిధంగా గూడూరు డివిజన్లో అనేకమంది సాఫ్ట్వేర్ ఉద్యోగులు బెంగళూరులో ఉద్యోగాలు



చేస్తున్నారని గూడూరు బెంగుళూరు బస్ సర్వీస్ ని కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా గూడూరు డిపో మేనేజర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షులు శివశంకర్ బీజేవైఎం నాయకులు కిరణ్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## వర్ల రామయ్య, గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు

**తిరుపతి కల్చరల్ మేజర్‌న్యూస్:** దళిత నాయకుడు టిడిపి ప్రచార అధికార ప్రతినిధి వర్ల రామయ్య జన్మదిన వేడుకలను టిఎంసి కాలనీలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు మాట్లాడుతూ దళిత నాయకుడు ఆదర్శ ప్రాయుడు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం నిరంతర పోరాడే వర్ల రామయ్య ఈ కాలంలో జన్మదిన వేడుకలు జరుపు కోవడం అని వివరించారు. బీసీ నాయ కులు జగన్నాథం మాట్లాడుతూ వరలరామయ్య ఒక ఐపీఎస్ అధికారిగా ఉన్నప్పటికీ తన పద వికి రాజీనామా చేసి ప్రజాసంక్షేమ కోసం రాజకీయంలో వచ్చారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, రామారావు, జ్ఞాన శేఖర్, చంద్ర సురేష్ సుబ్రహ్మణ్యం, సుభాషిని సుభాషిని పార్వతి కోకిల బంగారమ్మ, జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి జన్మదిన వేడుకలు కూడా నిర్వహించారు.

## తల్లిపాలు శిశువుకు అమృతం



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** తల్లిపాలు శిశువుకు అమృతం లాంటిదని ఐసీడీఎస్ సీడీపీఓ షేక్ మహబూబి అన్నారు. గురు వారం పట్టణంలోని సాధుపేట అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా మహబూబి మా ట్లాడుతూ పుట్టిన శిశువుకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలన్నారు. శిశువు ఆరోగ్యం గా, బలంగా ఉండేందుకు తల్లిపాలు దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, గర్భవతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు బి. సుజనా భార్గవి, షేక్ ఆరీఫా, ఎస్కే. మోతీజాన్, జే. రమాదేవి, టీ. రాధమ్మ, షేక్ షాహిదా, బాలింతలు, గర్భవతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు వారోత్సవాలపై ర్యాలీ



**వేదురుకుప్పం, మేజర్ న్యూస్:** జాతీయ తల్లిపాలు దినోత్సవం వారోత్సవాలు ను పురస్కరించుకొని మండలంలోని తిరుమల య్య పల్లి లో గురువారం పచ్చికాపలం వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలు విశిష్టతను గురించి ర్యాలీలో సిబ్బంది వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఎంపీహె చ్‌ఏలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగన్నపాలెంలో పింఛన్లు పంపిణీ



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగన్న పాలెం గ్రామంలో గురువారం యన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్లు ను సచివాలయం సిబ్బందితో కలసి టీడీపీ నాయకులు అయోధ్య బాల చంద్రయ్య శెట్టి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో 5 ఏళ్ళలో 250రూపాయలు చొప్పున పెంచిన పనికి మాలిన పాలనను చూసిన ప్రజలకు కూటమి పాలనలో ఒకే సారి 1000 రూపాయలు పెంచిన ఆనందాన్ని ప్రజలతో పంచుకు న్నామని అయోధ్య బాల చంద్రయ్య శెట్టి తెలిపారు.

## ఉప కులపతిని సన్మానించిన రోటరీ మాజీ అధ్యక్షులు



**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఉపకులపతి సిహెచ్ అప్పారావును కలసిన గూడూరు రోటరీ వెస్ట్ అధ్యక్షులు అధ్యక్షులు నరసప్ప ఘనంగా సన్మానించారు. గురువారం తిరుపతిలోని మినర్వ గ్రాండ్‌లో కలసిన నరసప్ప దంపతులు ఉపకులపతిని సన్మానించారు. ఈ సందర్భంగా ఉపకులపతి అప్పారవు నరసప్పతో తనకు గల అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. తాము ఇరువురు డిగ్రీ నుంచి పిజి వరకు ఎస్‌వి యూనివర్సిటీలో కలసి చదువున్నట్లు పేర్కొనడం విశేషం.

# ఘనంగా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ జన్మదిన వేడుకలు

**- పూతలపట్టు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను**
**- అన్ని వర్గాల ప్రజలు తనను కుటుంబ సభ్యుడిగా ఆదరిస్తున్నారు**
**- ఎమ్మెల్యే డాక్టర్ కె.మురళీ మోహన్ హామీ**

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ 45వ పుట్టిన రోజు వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. మొదటగా కాణిపాక వరసిద్ధి వినాయకున్ని దర్శించుకున్న తర్వాత గోపాలకృష్ణాపురంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పూతలపట్టు ఎమ్మెల్యే పాల్గొన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యేను కలిసేం దుకు నియోజకవర్గంలోని ఐరాల,తవణంపల్లి,బంగారు పాళ్యం, యాద మరి, పూతలపట్టు వంటి ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున అభిమా నులు, కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. అనంతరం శాలువాలు, పుష్ప గుచ్చాలు సత్కరించి నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సీల్స్ ఎమ్మెల్యేకు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు వేడు కల్లో సుమారుగా 100 మందికి పైగా అభిమానులు రక్తదానం కూడా చేశారు. పదివేల మందికిపైగా కార్యకర్తలు, నాయకులు, అభిమా నులకు అన్నదాన కార్యక్రమం చేశారు. అభిమానుల నడుమ భారీ కేక్ కట్ చేశారు పూతలపట్టు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గంలోని అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఎమ్మె ల్యేగా తాను మొదటి పుట్టిన రోజును జరుపుకుంటున్నానని చెప్పారు. తనకు ఎమ్మెల్యే సీటు వస్తుందా రాదా అన్న అనుమానం మొదట్లో ఉండేదని.. కానీ పూతలపట్టు నియోజకవర్గంలోని ముఖ్య నేతలందరూ తనకు సహకరించడంతోనే ఎమ్మెల్యే సీటు దక్కడంతో పాటు ఎమ్మె ల్యేగా గెలుపొందగలిగానని చెప్పారు. మీ అభిమానం ఎప్పటికీ మరు వలేను.. మీకు జీవితాంతం రుణపడి ఉంటాను.. అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆదరిస్తున్నారు.. ఇది చాలు నేను ప్రజలకు అంకితమై సేవ చేయడానికి అంటూ భావావేగానికి గురయ్యారు. కలిసికట్టుగా పని చేస్తూ పూతలపట్టు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేయ డానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యే. తన పుట్టినరోజు వేడుకల్లో రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజక వర్గం నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# జాతీయస్థాయి స్కాలర్‌షిప్ పరీక్ష ద్వారా రూ.2.50 కోట్ల స్కాలర్‌షిప్‌లు




**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** నీట్, జేఈఈలలో ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు తర్ఫీదును ఇచ్చే శిక్షణ కార్యక్రమానికి సుమారు రెండున్నర కోట్ల రూపాయల విలువైన స్కాలర్‌షిప్‌లు పొందేందుకు 8 నుంచి 12 తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రకటించింది. ఈ మేరకు ప్రతినిధులు గురువారం తిరుపతిలో అంతే 2024 పోస్టర్ ఆవిష్కరించారు. జాతీయస్థాయి స్కాలర్‌షిప్ పరీక్ష ఆంతే 2024 గోడ పత్రికను ఆకాష్ తిరుపతి కేంద్రంలో సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ కెఎస్‌ఆర్‌ఎస్ సుబ్రహ్మణ్యం, ఆంధ్రప్రదేశ్ రీజనల్ సేల్స్ హెడ్ నిశాంత్ మిశ్రా, బ్రాంచ్ హెడ్ మోడెం నరసింహులు స్థానికంగా ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ కార్య క్రమం కొనసాగిస్తున్నట్టు ప్రకటించారు. ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీ సెస్ లిమిటెడ్ యొక్క జాతీయ స్కాలర్‌షిప్ పరీక్ష, ఆంతే అక్టోబర్ 19- 27, 2024 వరకూ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో జరుగుతుంది. వంద శాతం వరకు స్కాలర్‌షిప్‌లు అందుబాటులో ఉన్నాయి. తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 100 మంది విద్యార్థులకు, తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులకు నగదు పురస్కా రాలు అందించనున్నారు. కెన్నెడీ స్పేస్ సెంటర్, ఫ్లోరిడా, యుఎస్ఏ కు 5-రోజుల మొత్తం ఖర్చుతో కూడిన పర్యటనను ఐదుగురు విద్యా ర్థులు గెలవగలరు. గత సంవత్సరం, 11.8 లక్షల కంటే ఎక్కువ మంది విద్యార్థులు పరీక్ష రాసి రికార్డు సృష్టించారు. చాలా మంది టాపర్లు (నీట్ యుజి, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్) అంతే తో తమ ప్రయాణాన్ని ప్రారంభించారు. రిజిస్ట్రేషన్లు తెరిచి ఉన్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆన్‌లైన్‌లో ఆంతే.ఆకాష్.ఏసి.ఇన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు లేదా వారి నగరంలో సమీపంలోని ఆకాష్ కేంద్రాన్ని సందర్శించవచ్చు.

# విదేశీ విద్య, ఉపాధిలపై ఉచిత రిజిస్ట్రేషన్‌తో సదస్సులో పాల్గొనండి

**- గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2024 పిలుపు**

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్దనున్న, కెన్సస్ హోటల్ నందు ఈ నెల 3 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు గ్లోబల్ ఎడ్యుకేషన్ ఫెయిర్ 2024పై విదేశీ విద్య, ఉపాధి అవగాహన సదస్సును నిర్వహిస్తున్న ట్లు.. టెన్త్ పూర్తి చేసి ఆపై విదేశాలలో చదువుకోవాలనుకుంటున్న వారంతా ఈ అవగాహన సదస్సు ద్వారా వారి కలలను సాకారం చేసుకోవచ్చునని.. ఇంటర్నేషనల్ క్యాంపస్ కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి నరసింహారెడ్డి బంధర్ల పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్క్లబ్లో గురు వారం మీడియా ముందు గ్లోబల్ హెడ్ శిరీష్ కోమాతో కలిసి నరసిం హారెడ్డి మాట్లాడుతూ... జనరల్ నాలెడ్జ్ తో పాటు ఇంగ్లీష్ స్పీకింగ్ ఉంటే .. మార్కుల పర్సంటేజీ తక్కుఉన్నా వారికి ప్రాధాన్యత ఉంటుం దన్నారు. ఈ సదస్సుకు రానున్నవారు డాక్యుమెంట్స్ సంబంధించిన స్టాండ్ కాపీతో వచ్చినా సరిపోతుందన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలకు సంబంధించి దాదాపు 60 యూనివర్సిటీలు తమ పరిధిలో ఉన్నాయన్నారు. విదేశీ యూనివర్సిటీలలో చదువుకునే స్థాయి తమ కు లేదని చింతించవలసిన పనిలేదన్నారు. చదువుకోవడానికి తామే ఎడ్యుకేషన్ లోన్ ఇచ్చి తద్వారా చదివించి...ఫారన్ లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించి...వారి కాళ్లపై వాళ్లే నిలబడేలా..ముందుండి నడిపిస్తామన్నారు. ఫారెన్ లో వాతావరణం తద్వారా ఆరోగ్య సమస్య లు తలెత్తితే అలాంటి వాటి నుండి అధిగమించడానికి సహాయ సహకా రాలుంటాయన్నారు. గత రెండు సంవత్సరాలుగా 1200 మందిని ఈ ప్రాతిపదికన తాము పంపామన్నారు. ఎంతో మంది ఐటీ కంపెనీ స్టూడెంట్స్‌కి పూర్తి ఇన్ఫర్మేషన్ ఇచ్చి వారిని విదేశాలకు పంపామ న్నారు. లిఐటి రంగం దెబ్బతినడానికి, బాగుపడటానికి కారణం మీ క్యాంపస్ లే అంటూ ఓ విలేఖరి ప్రశ్నించగాలి..అవునని ఒప్పు కుంటూ ప్రతి రంగంలో గుడ్ అండ్ బ్యాడ్ ఉంటాయని చిరునవ్వుతో సమాధానమిచ్చారు.



# ఎమ్మెల్యే పులివర్తి నాని పింఛన్ పంపిణీ

**సచివాలయ ఉద్యోగులు, అధికారులతో కలిసి పెన్షన్ పంపిణీ**

**కేవలం రెండు రోజుల్లోనే నూరుశాతం పింఛన్ల పంపిణీ అందించేందుకు ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేసి పేద వారికి ఆసరాగా నిలుస్తోందని, ఎక్కడ చూసినా అధికారులు లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయాన్నే పెన్షన్లు పంపిణీ ఇస్తున్నారని ప్రభుత్వం పట్ల పెన్షన్‌లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని నిరాశ్రయులకు పెన్షన్ పంపిణీ చేయడం ఆనందాన్ని కలిగించిందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండవ నెల పింఛన్లను గురువారం ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు అందించే కార్యక్రమాన్ని చందగ్రిరి ఎంయల్‌ఏ పులివర్తి నాని తన నియోజకవర్గంలో అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు, రామ చంద్రాపురం మండలంలోని దేశూరి కండ్రిగ, హరిజనవాడలో రావిళ్లవారి పల్లటలలో, పంచాయతీ సచివాలయంలో వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, దివ్యంగులకు, దీర్ఘకాల జబ్బులతో బాధపడే వారికి, డప్పు కళాకారులకు, జానపద కళాకారులకు పెంచిన సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించారు. పెంచిన పింఛన్లతో ఎలాంటి చీకుచింతా లేకుండా బతుకు సాగదీయవచ్చునని లబ్దిదారులు అభిప్రాయపడ్డారు. ఆయాగ్రామాలలో ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అడ్డగోలు పాలనతో చేసిన అప్పులు ఒక పక్క భయపెడుతున్నా,ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచి అందిస్తున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గంలోని సమస్యలపై మాట్లాడుతూ అండర్ డ్రైనేజ్ చెరువుల అను సంధానం, నీటి కొళాయిలు, రోడ్లు వంటి సమస్యలపై అధికారులతో ఇప్పటికే మాట్లాడినట్లు నిధులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. వాలంటీర్లు లేకపోతే ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం సాధ్యం కాదన్న విషయాన్ని, సుసాధ్యం చేస్తూ కేవలం రెండు రోజులలోనే 100% లబ్ధిదారులకు పింఛన్లు అందించి ఇది మాటలు ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని నిరూపించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా 99 శాతం పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి, ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఆశయం, అధికారుల సహకారం కలగలిపి సామాజిక పింఛన్ల పంపిణీని విజయవంతంగా నిర్వహించగలిగామని ఎమ్మెల్యే నాని అన్నారు. ఇదే స్ఫూర్తితో చంద్రగిరి నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిం చుకుందామని పిలుపునిచ్చారు. రామ చంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, చిత్తూరు జిల్లా తెలుగుదేశంపార్టీ అధికార ప్రతినిధి చినబాబు, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, హరిప్రసాద్‌నాయుడు, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, అధికారులు, సచివాలయ సిబ్బంది, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం, అభివృద్ధి

**మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందించిన ఘనత సీఎం చంద్రబాబుదే**

**గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎస్ థామస్**



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబుతోనే సంక్షేమం అభివృద్ధి రాష్ట్రంలో పరిపాలన బాగుంటుందని ప్రజలు గ్రహించారని గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి.ఎస్.థామస్ అన్నారు. గురువారం కార్వేటి నగరం మండలం కొల్లాగుంట పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ ఎమ్మెల్యే థామస్ ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మాటకు కట్టుబడి పెంచిన పెన్షన్లను అందజేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు. ఇంటి వద్దకే వెళ్లి పింఛన్ పంపిణీ అతని చేతుల మీదుగా అందించారు.

పేదల ముఖంలో నవ్వు చూడాలని వారి ఆర్థిక ఇబ్బందులను గట్టే ఎక్కించాలని ఉద్దేశంతో ఎన్డీఏ కూటమిప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ చరిత్రలో నిలబడుతుందని వికలాంగులు వితంతువులు వృద్ధులకు ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తున్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబుకి కృతజ్ఞతగా ఉండాలని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు 97.54శాతం పెంచల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండలంలో ఉదయం 6గంటల నుంచి పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని మహా యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగ్రా యాదవ్, జిల్లా బీసీ సెల్ నాయకులు బీగాలరమేష్, జయచంద్రన్ కేశవులు పవన్ ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, మండలంలో సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతంతో సమానం

**డీఎంహెచ్‌ఓ ప్రభావతి దేవి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చంటి బిడ్డలకు తల్లిపాలు అమృతంతో సమానములు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రభావతి దేవి పేర్కొన్నారు. గురువారం స్థానక చిత్తూరు జిల్లా ప్రభుత్వం ఆసుపత్రి పీపీ యూనిట్ నందు తల్లి పాల ప్రాముఖ్యత, అవగాహనా పోస్టర్స్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ హనుమంతరావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ అరుణ్ కుమార్ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది, ఈ నెల మొదటివారమంతా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సచివాలయం, వెల్ నెస్ సెంటర్స్, అంగన్వాడీ కేంద్రంల నందు ముర్రు పాలు వలన లాభాలు,తల్లి పాలు వలన తల్లికీ, బిడ్డకు కలిగే లాభాలు, తల్లి పాలు ఇచ్చే విధానం, తల్లి పాలతో పాటు అదనపు ఆహారం, మొదలైన అంశాలు పట్ల గర్భిణీ లకు, తల్లులకు, వారి కుటుంబ సభ్యులకు అవగాహనా కార్యక్రమంలు ఆరోగ్య శాఖ, స్త్రీ శిశుసంక్షేమ శాఖా ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని బిడ్డ పుట్టిన మొదటి గంట లోనే తల్లి పాలు మొదలు పెట్టాలని, ముర్రు పాలు పట్టించాలి మొదటి మూడు రోజులు ముర్రు పాలు వలన బిడ్డ కు వ్యాధి నిరోధక శక్తి వస్తుందని, ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వలని, ఆరు నెలలు తరువాత అదనపు ఆహారం ఇవ్వలని,వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించుకోవాలని, తల్లీ పాలు ఇవ్వాడం వలన తల్లికీ రొమ్ము క్యాన్సర్, గర్భశాయ క్యాన్సర్ నుండి రక్షణ కలుగుతుందని, బిడ్డ కు ఇన్ఫెక్షన్ రాకుండా నిరోధిస్తుందని, శిశువులో పోషకాహర లోపం, శిశు మరణాలు తగ్గుతాయని ఇంకా సమాజంలో ఏమైనా అపోహలు ఉంటే వాటిని తొలగించాలి. జిల్లా వ్యాప్తంగా తల్లి పాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో కాలేజ్ గైనిక్ హెచ్‌ఓడి డాక్టర్ శేషు సాయి, చిత్తూరు గైనకాలజిస్ట్ డాక్టర్ ఉషశ్రీ, డాక్టర్ లత, ఐసిడిఎస్ నోడల్ అధికారి జయంతి, నర్సింగ్ స్టూడెంట్స్ తల్లులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

**నిబంధన ప్రకారం ఓటింగ్, లెక్కింపు ప్రక్రియ**

**మెజారిటీ ఓట్లు సాధించిన ఐదుగురు సభ్యుల ఎన్నిక**

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఐదుగురు సభ్యుల స్టాండింగ్ కమిటీకి ఎనిమిది మంది పోటీ చేయడంతో గురువారం నగరపాలక కమిషనర్, ఎన్నికల అధికారి డా.జె అరుణ ఆధ్వర్యంలో నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. నగరపాలక కౌన్సిల్ ప్రత్యేక సమావేశం నిర్వహించి స్టాండింగ్ కమిటీ ఎన్నికల సంబంధించిన వివరాలను కమిషనర్, ఎన్నికల అధికారి డా. జె అరుణ సభ్యులకు వివరించారు. ఐదుగురు సభ్యులు ఉన్న స్టాండింగ్ కమిటీకి 8 మంది పోటీ చేస్తుండడంతో ఎనిమిది మంది పేర్లతో కూడిన బ్యాలెట్ పేపర్లను సభ్యులకు జారీ చేయడం జరుగుతుందని, ఒక్కొక్క సభ్యులు ఐదుగురికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉందని వివరించారు.



**నిబంధన ప్రకారం ఓటింగ్ ప్రక్రియ...** స్టాండింగ్ కమిటీ ఎన్నిక ప్రక్రియను నిబంధన ప్రకారం నిర్వహించారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పీవో, ఏపీవో, కలెక్టరేట్ ఎన్నికల విభాగం చెందిన అధికారుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. సభ్యులకు బ్యాలెట్ పత్రాన్ని అందించగా.. వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటింగ్ ఛాంబర్‌లో ఓటు హక్కు వినియోగించుకుని బ్యాలెట్ పత్రాన్ని బ్యాలెట్ బాక్స్‌లో వేశారు. ఎన్నికల ప్రక్రియను వీడియో చిత్రీకరణతో పారదర్శకంగా నిర్వహించారు.

**కౌంటింగ్ ప్రక్రియ....** ఓటింగ్‌కు కేటాయించిన నిర్ణీత సమయం ముగిసిన అనంతరం ఎన్నికల అధికారి, పీవో, ఏపీవోలు సంబంధిత అభ్యర్థులు, పార్టీల ఏజెంట్ల సమక్షంలో లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. పోలైన ఓట్లను ఎన్నికల పరిశీలకుల సమక్షంలో లెక్కించారు. అనంతరం పోలైన ఓట్లలో ఎక్కువ ఓట్లు సాధించిన మొదటి ఐదుగురిని కె.నిర్మల-29 ఓట్లు, రాజేష్ కుమార్ రెడ్డి- 29, ఆర్.శశి కుమార్-29, ఎస్.సుష్మ- 29, కె.అశోకన్-28లను నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, కమిషనర్ డా. జె అరుణ ప్రకటించారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116